


-విమలా రామం

రాండి?" అని అడిగాను.

"ఇంకా వాళ్ళ దగ్గర నుంచి టాబు రాలేదమ్మా" అన్నా రాయన.

వాణిని చూద్దామనిపించినా, పెళ్ళి సంగతేమీ తేలకుండా అక్కడికి వెళ్ళటానికి నాకు మనస్కరించలేదు.

ఈ లోగా నా పరీక్షలు రావటంతో మళ్ళీ నెం దాకా నా కివేవీ గుర్తే లేకుండా పోయాయి.

పరీక్ష అయిపోగానే ఎలా వ్రాసింది మాస్టారికి చెప్పుతూండేదాన్ని. కాని, ఆఖరి పరీక్ష నాడు ఆయన కాలేజికి రాలేదని, ఆయన ఒంట్లో బాగాలేదని తెలిసింది. ఇంటికి వస్తూనే ఆదరా బాదరాగా నాలుగు మెతుకులు తిని మాస్టారి ఇంటికి వెళ్ళాను.

ఆయన్ని మంచంపైన చూసేసరికి ఉలిక్కిపడ్డాను. ఒక్క రోజులో ఆయన కంత జబ్బుచేయటం నా కాశ్చర్యం, బాధ కలిగించాయి. విపరీతమైన జ్వరంతో ఉన్నా రాయన. కొందరు విద్యార్థులు, డాక్టరు అంతా చుట్టూ మూగి ఉన్నారు. ఎందుకో విపరీతంగా భయపడ్డాను.

ఆ అనారోగ్యంతో ఆయన నెల రోజులు బాధపడ్డారు. ఆయన కది పునర్జన్మ అనవచ్చు. అప్పుడప్పుడు పోయి చూసి వస్తుండే దాన్ని. ఆయనకు లేచి తిరిగే శక్తి రావటానికి మరో నెల పట్టింది.

మా ఫలితాలు వచ్చాయి. నేను ఫస్టు క్లాసులో పాసయ్యాను. ఆ శుభ వార్త చెబుదామని రెక్కలు కట్టుకుని ఆయన ముందు వాలాను. ఆ సమయానికి ఆయన ఇంట్లో లేరు. జమదగ్ని మాస్టారి ఇంటికి వెళ్ళారని తెలిసి అక్కడికే వెళ్ళాను.

"మీ ఆశీర్వాదం పిల్ల నేను పాసు అయ్యాను, మాస్టారూ!" అన్నాను ఆయన కాళ్ళకు నమస్కరిస్తూ.

"అవును, తల్లీ, శ్రమపడి ఫస్టు క్లాసు తెచ్చుకున్నావు. నా కెంతయినా ఆనందంగా ఉంది" అన్నా రాయన. నా గురించి జమదగ్నిగారికి ఎంతో ఇదిగా చెప్పారు.

కాస్సేపు కబుర్లయ్యాక మాస్టారితో వాళ్ళింటికి బయలుదేరాము. దారిలో—

"మీ కంత జబ్బు చేసిందేమిటి, మాస్టారూ? మేమెంత హడలిపోయామో తెలుసాండి?" అన్నాను.

ఆయన నవ్వాలని వృథా ప్రయత్నం చేశారు కాని, బాధే ముఖం మీద రేఖలు దిద్దుకున్నాయి.

"మీరేదో బాధపడుతున్నారు, మాస్టారూ?" అన్నాను.

ఆయన కళ్ళలో నీళ్ళు తిరిగాయి. నేను కొయ్యబారి పోయాను. అంతటి గంభీరుడికి, పండితుడికి, అందరిమధ్య మెసులుతూ అన్నీ అనుకునే విధంగా జరిగే ఆ ఉన్నత వ్యక్తికి కన్నీళ్ళా? నేను నమ్మలేనిదానిలా, విమూఢురాలిలా ఆయన వైపు చూశాను.

"అవును, తల్లీ, ఎవ్వరూ తీర్చలేనిది నా బాధ. నువ్వు తప్ప కనీసం ఎవరూ గుర్తించనయినా లేకపోయారు."

నా కేమని ఓదార్చాలో అర్థం కాలేదు.

అప్పటికి పార్కు దగ్గరికి వచ్చాము. "కాస్సేపిక్కడ కూర్చుని వెళదామా, అమ్మా?" అన్నా రాయన.

ఇద్దరం పార్కులోకి నడిచాము. ఓ చోట కూర్చున్నాక చెప్పమన్నట్టు ఆయన వైపు చూశాను.

"వాణి కా పెళ్ళి సంబంధం కూడా తప్పిపోయిందమ్మా" అన్నా రాయన దిగులుగా.

"అయ్యో—ఏం జరిగింది? వాణికేం లోటుందని వద్దన్నారు? కట్నం కోసమా?"

"అది కాదమ్మా! పెళ్ళికయ్యే ఖర్చంతా నేనే భరిస్తానని చెప్పాను. అయినా, వాళ్ళు దిగి రాలేదు. కట్ట తోటకూరకి కూడా బేరమాడే మాస్టారు ఇన్ని వేలు ఒక అనామకురాలి గురించి ఖర్చుపెట్టబోవట మేమని ఆశ్చర్యపోతున్నావా, అమ్మా?"

"ఛ అదేంకాదు, మాస్టారూ! మీరు చేస్తున్న గొప్ప త్యాగాన్ని కూడా గుర్తించ లేనంత మూర్ఖురాలినేనా నే నా వేళ చూసింది — అని ఆశ్చర్యపోతున్నాను."


ఆయన పేలవంగా నవ్వారు. "పిచ్చి తల్లీ! ఇది లోక సహజ మమ్మా! నేను డబ్బు దగ్గర అంత నిక్కచ్చిగా ఉండటానికి కారణం నీకే కాదు, ఎవరికీ తెలియదు. ఈ నాడు మా పిల్లలు సూగుటయ్యాలలో ఊగుతున్నారు కాని, నా చిన్నతనమంతా కష్టాలతోనే గడిచింది. ఆస్తంతా దుర్వ్యసనాలకి ఖర్చుపెట్టిన మా తండ్రి నన్ను, నా చెల్లెల్ని అనాథలుగా లోకంలో విడిచి వెళ్ళిపోయాడు. వారాలు చేసుకుని చదువుకునే నాకు చెల్లెలికి పెళ్ళిచేసే స్తోమతు ఎక్కడిది? ఎప్పుడో చదువు పూర్తయి ఉద్యోగం వచ్చి సంపాదించే వరకు చెల్లాయికి పెళ్ళి కాకుండా ఎలా? అన్నేళ్ళాగితే ఆ తర్వాత అది జరగటమే అసంభవం. అలాంటి సందిగ్ధావస్థలో ఉండగా నా స్నేహితుడు మా చెల్లెల్ని పెళ్ళాడతానని ముందుకు వచ్చాడు. కాని? ..."

"చెప్పండి, మాస్టారూ, ఆగి పోయారేం?"

"అతనిది మా కులం కాదు."

"ఈ రోజుల్లో చాలా మంది కులాంతరాలు చేసుకుంటున్నారుగా?"

"ఇది ఈ నాటి సంగతి కాదమ్మా. ఇరవయ్యేళ్ళ నాటి మాట. ఎక్కువ కులం వాడినని చెప్పుకోవటం తప్ప ఎర్రని ఏగానికి కూడా మారని రోజు లవి. అర్ధాకలి తప్ప నా దంటూ నా కేమీ మిగలని కాల మది. చుట్టాలు, తోటి కులస్థులు నాకు ఒరగబెట్టిందేం లేదు. గుణంలో వీళ్ళందర్నీ మించిన నా స్నేహితుడు నా చెల్లెల్ని పెళ్ళాడి ఏ లోటూ


ఆంధ్ర స్టేట్‌కు ఏజంట్లు:
మెస్సర్స్. ప్రభాకర్ ఏజన్సీస్, బ్రాహ్మణ వీధి, విజయవాడ-1.

లేకుండా చూసుకుంటానంటే కాదనలేక పోయాను. గతిలేక అలాంటి పని చేశానని అందరూ నన్నాడిపోసుకున్నారు. మునిగి పోతున్నవాడికి గడ్డిపరక కూడా అందివ్వని ఈ పుణ్యాత్ములు, చేయి అందించి గట్టున పడవేసిన మనిషి కులం తక్కువ వాడని నానా మాటలు అన్నారు. అతనికీ మాట తప్పలేదు, నాకూ తప్పలేదు. నన్ను నా వాళ్ళు వెలివేశారు. అతన్ని వాళ్ళ వాళ్ళు దూరంగా తోసేశారు.

నా మనస్సు చివుక్కుమంది. "అయ్యో, పాపం! మనుషుల మంచితనానికి ఇదా ప్రతిఫలం?"

"నన్నెవ్వ రేమన్నా నాకేం బాధ లేదమ్మా. వాటిని భరించే శక్తి నాకు చిన్ననాడే వచ్చింది. నా స్నేహితుడే పడరాని పాట్లు పడ్డాడు. నన్ను గట్టున పడవేసిన వాడు తాను వరదలో చిక్కుబడి పోయాడు. తన పెళ్ళి కనక తన ఇష్టం వచ్చినట్లు చేసుకో గలిగాడు. కాని, తరవాత అతని కో కూతురు పుట్టింది. పెళ్ళి కెదిగి వచ్చింది. అప్పుడు అమ్మాయి పెళ్ళి చెయ్యటమే అతని కో సమస్య అయి పోయింది. అతని లాంటి మంచిమనిషే మరొకడు దొరకాలి. అంతవరకూ ఆ అమ్మాయి పెళ్ళి కావటం కష్టమే!"

"ఇన్నేళ్ళు గడిచినా ఇంకా సంఘంలో మార్పు రాలే దంటారా, మాస్టారూ?"

"ఏమోనమ్మా? వచ్చిందని కొంద రంటున్నారు. మరికొంద రనుకుంటున్నారు. ఎంత మార్పు వచ్చిందో నాకుమాత్రం అంతుపట్టడం లేదు. ఎన్ని కులాంతర వివాహాలు జరుగుతున్నాయి? చేసుకున్న వాళ్ళు ఎంత మంది ధైర్యంగా నిలబడ గలుగుతున్నారు? రోజులు మారాయని ఎందరో అనటమే కాని, ఈ విషయంలో మారవలసినంత మారినట్లు నా కనిపించటం లేదమ్మా. ఒక వేళ నా అంచనా తప్పయితే మరి వాణికి పెళ్ళెందుకు కావడటం లేదమ్మా?"

నేను ఉలిక్కిపడ్డాను. "వాణా? వాణి మీకు ..."

"అవునమ్మా. వాణి నా మేనకోడలు. ఆ మాట ధైర్యంగా నా భార్యతోటే చెప్పుకోలేక పోతున్న దురదృష్టవంతుణ్ణి. ఎవరో పక్షారలేదని నిందించటం ఎందుకు? నా స్వంత విషయంలోనే నా భార్య మనస్సు మార్చలేకపోయాను. కులాంతరం చేసుకున్న మా చెల్లెల్ని చేరదీస్తే మా పిల్లల పెళ్ళిళ్ళు కేమవుతుందోనని ఆమె భయం. నా కతడు బావ మాత్రమే కాదు, ఒకప్పుడు నా ఇంట్లో దీపం వెలిగించిన దేవుడేనని అంటే, కావాలంటే డబ్బు సాయం చేయండి కాని, వాళ్ళింటికి రాకపోకలుమాత్రం పెట్టుకోకండి — అని విన్నవిస్తూనా చెప్తోంది. అందు కామెను



ముస్తాబు

చిత్రం—పి. ఆగాచార్య (ధర్మపురి)

నిందించి ప్రయోజనం లేదు. ఈ కుల వ్యవస్థలో కూరుకుపోయి మనసులు కుళ్ళబెట్టుకున్న వాళ్ళంతా ఇలాగే భయపడి పోతున్నారు. పిరికి వాళ్ళుగా నశించి పోతున్నారు. చెడుకోసం మారినంత సులువుగా మంచికి మనుషులు మారటం లేదు. అందుకనే, ఇప్పుడు మా చెల్లెలూ, వాళ్ళూ ఇక్కడికి వచ్చి ఉంటున్నారని, ఆ కుటుంబానికి నేనే ఇప్పుడు ఆధారమని ఆమెకు చెప్పలేదు కూడా!"

"మరి వాళ్ళ నాన్నగారు ..."

ఆయన కంఠం బొంగురుపోయింది.

"ఆ పుణ్యాత్ముడు ఆ బెంగతోనే ఈ లోకం వదిలిపెట్టాడమ్మా!"

"అయ్యో, పాపం!"

"తను చేసిన పని ఎంత మంచిదయినా, తోటి వాళ్ళు సహించనప్పుడు మనిషికి వంచితనం మీదనే నమ్మకం పోతుందమ్మా! ఎన్నో ఏళ్ళు ఎవరి మాటల్నీ లెక్క చేయని నా స్నేహితుడు — వాణి పెళ్ళి ప్రయత్నాలు మొదలయ్యాక ఆ ధైర్యాన్ని పోగొట్టుకున్నాడు. ఎన్ని సంబంధాలు చూసినా, వాళ్ళు అతని పెళ్ళి గురించే ఎత్తే వారు. నీ కులంలో నీకు పిల్లే దొరకలేదా — అనేవారు. గొప్ప కులం పిల్లని చేసుకుంటే గొప్పవాడివయి పోతాననుకున్నావా? అనే వారు. మనుషుల మంచితనం అర్థం చేసుకోని వాళ్ళ వితండవాదాలకి, వికృత ప్రశ్నలకి [illegible] ముంటుంది? వాణి పుట్టడమే మహాపరాధం అన్నట్లు మాట్లాడే మనుషులు కూడా తారసపడ్డారు. ఒకరు కాదు, ఇద్దరు కాదు— అందరూ అదే మాట అంటూంటే ఎంత గుండెనిబ్బరం కలవాడయినా ఎంతకాలం నిలబడగలడు? చివరి కతని మనోవ్యథే అతన్ని బలి తీసుకుంది. ఒకప్పుడు నన్ను ఉద్ధరించిన నా స్నేహితుడికి నేనేమీ చేయలేకపోయాను. ఇప్పుడు డబ్బంటే సమకూర్చగలనుకాని, మనుషుల మనస్సుల నెలా మార్చగలను? మంచి మనిషి ఏదో వాటికి దొరక్కపోడని ఆశతో గడపటం తప్ప నేను చేయగలిగే దేముంది?"

"ఆ పెళ్ళికొడుకు మీకు బాగా తెలిసినవాడే అన్నారుగా? పోనీ చెప్పి ..."

"అతని కన్నీ చెప్పాకనే నమ్మా — నే నా పెళ్ళి చూపులు ఏర్పాటు చేసింది. చదువుకున్నవాడు, తెలిసినవాడు, నా మాటమీద గౌరవ మున్నవాడు — అతనే సమాధాన పడలేకపోయాడంటే, వాళ్ళవాళ్ళని ఒప్పించలేక పోయాడంటే— ప్... లాభం లేదమ్మా!"

ఆయన ముఖం చూసేసరికి నా గుండె నీరయిపోయింది. మేరుగంభీరుడైన అంతటి వ్యక్తి నిస్తేజంగా, నిర్వీర్యంగా నాముందిలా కూలబడిపోవటం భరించలేకపోయాను. ఆయనకు నామీ దెంత అభిమానం లేకపోతే నాతో ఇన్ని సంగతులు చెప్పుకొని ఉంటారు? ఏదో విధంగా ఆయనకు ధైర్యాన్నివ్వా లనిపించింది.

"పోనీ అత నెక్కడుంటాడో చెప్పండి, మాస్టారూ, మా నాన్నగారితో చెప్పి మాట్లాడేలా చేసాను. కావాలంటే నేనే ..."

"నువ్వెంతో మంచి మనస్సుతో వాణికి ఉపకారం చేద్దామనుకుంటున్నావు. కాని, వాళ్ళు అందుకు సిద్ధంగా లేరమ్మా!"

"ఎవ్వరు వాళ్ళు?"

ఆయన పేలవంగా నవ్వారు. "వాణి సంగతి తెలుసుకుందామని వెడితే— నీ పేరేమిటని, మీ వర్ణ మేమిటని, నీ గురించి వివరాలన్నీ అడిగారు."

నేను ఉలిక్కిపడ్డాను. "నా గురించి అడిగారా?"

"అవునమ్మా! తలుచుకుంటే బాధ, నవ్వు వస్తున్నాయి. నిన్ను వాణికి తోడు కోసమని తీసుకునివెడితే నువ్వా పెళ్ళి కొడుక్కి నచ్చావట. మీ నాన్నగారికి చెప్పి నే నా ఏర్పాట్లేవో చెయ్యాలట."

నేను పిచ్చతో చిక్కచచ్చిపోయాను. [illegible] ★